విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 13, జనవరి 2023

జగనన్న ఇళ్ల నిర్మాణాలకు 5లక్షలు ఇవ్వాల్సిందే

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : రాష్ట్రంలో జగనన్న ఇళ్ల నిర్మాణాలకు వైసీపీ ప్రభుత్వం ఇస్తున్న ఒక లక్ష ఎనభైవేలు చాలదని రూ. 5లక్షల రూపాయలు ఇస్తూ కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు తక్షణమే స్వాధీనం చెయ్యాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధితుల పక్షాన ఆపార్టీ రాష్ట్ర నాయకత్వం పోరుబాటకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో గురువారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ సహా పలువురు నాయకులు కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో పోరుబాట కరపత్రాలను గురువారం విడుదల చేశారు. ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు, సీపీఐ జిల్లా. సహాయ కార్యదర్శి మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, శ్రీరాములు, కేశవరెడ్డి, రాజేష్ గౌడ్, సంతోష్ కుమార్, నగర సహాయ కార్యదర్శి అల్లిపీరా,ఎఐటీయుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జునతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ పేద ప్రజల ఇళ్ళ నివేశస్థలాలు, నిర్మాణాలపట్ల సీఎం జగన్ నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వం పై పోరుబాట కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 17నుండి 30 వరకు జగనన్న ఇళ్ళు, టిడ్కో ఇళ్ళ లబ్దిదారులతో అర్జీలపై సంతకాలు సేకరిస్తామన్నారు. 30 న మండలాలు, నియోజకవర్గ కేంద్రాలు, జిల్లా కేంద్రంలో బాధితులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 6న సదస్సులు నిర్వహించి జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులకు లబ్దిదారుల అర్జీలు, వినతి పత్రాలు అందజేస్తు న్నామన్నారు.22న విజయవాడ లో రాష్ట్ర వ్యాప్తంగా లబ్ది దారులందరితో కలసి మహా ధర్నా చేపడుతున్నట్లు జాఫర్ తెలిపారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి జగనన్న ఇళ్ళ పట్టాలు ఇచ్చారే గాని అవన్నీ నిరుపయోగంగా మారాయని విమర్శించారు. కేంద్ర ప్రభు త్వం ఇస్తున్న లక్షా యాభై వేలకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం 30వేల రూపాయలు కలిపి మొత్తంగా ఒక లక్ష ఎనభైవేల రూపాయలు లబ్దిదారులకు ఇస్తోందని ఆ సొమ్ము ఇంటి నిర్మాణానికి ఏమాత్రం చాలదన్నారు. జగనన్న ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలతోపాటు ఇసుక, స్టీల్ సైతం లబ్దిదారులకు ఉచితంగా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. జగనన్న ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సెంటు స్థలం పేద కుటుం బానికి చాలదని గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇవ్వాలని డిమాం డ్ చేశారు.లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సీపీఐ అనుబంధం అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో అనంత రూరల్ ప్రాంతంలోని నవయుగ కాలనీలో సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ నేపద్యంలో కాలనీ మహిళలు తీర్చి దిద్దిన రంగవల్లులు గొబ్బెమ్మ లతో అలంకరణ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి యువజన సమాఖ్య మాజీ రాష్ట్ర నాయకుడు, సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు,జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగురంగుల ముగ్గులు, ఆట పాటలు భారత సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా యువతీ యువకులు సంక్రాంతి పండుగను జరుపుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో యువతకు క్రికెట్, వాలీబాల్, ఇతర క్రీడలు,మహిళలకు ముగ్గులు,విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన్నట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన 25మంది యువ మహిళలకు సీపీఐ, మహిళా సమాఖ్య, ఎఐవైఎఫ్ నాయకులు బహుమతులు పంపిణీ చేశారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి అల్లి పీర, కార్యవర్గ సభ్యులు మున్న, రాజు, కుర్షిద, జానకి, ఎఐవైఎఫ్ నగర అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, లిఖిత, షకీల్, సాయి, వాసు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వీరబ్బాయి దొర ఆకస్మిక తనిఖీ. బుక్కరాయసముద్రం సచివాలయం -1 నందు పాటశాలకు వెళ్ళని 10 నుండి 19 సం. కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడ మైనది. ఈ కార్యక్రమం ను జిల్లా వైద్యం ఆరోగ్య శాఖాధికారి డా.వీరబ్బాయి దొర గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ 10 నుండి 19 సం,,ల కిశోర బాలికలు రక్తహీనత పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలి. రక్తహీనత కలిగి ఉన్న బాలికలు ఏఎన్ఎం ద్వారా ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు తీసుకొని రోజుకు ఒకటి చొప్పున వాడాలి.అలాగే ఐరన్ మాత్రల తో పాటు గా ఐరన్ అందించే ఆహార పదార్థాలు వేరుశనగ,బెల్లం,నువ్వులు, డ్రై ఫ్రూట్,బచ్చలి ఆకు,గోంగూర వంటి పచ్చని ఆకుకూరలు,మరియు కూరగాయలు, దానిమ్మ వంటి పండ్లు విరివిగా తీసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి డా.యుగంధర్, జిల్లా ఆర్ బి ఎస్ కె నోడల్ అధికారి డా.నారాయణ స్వామి,ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డా స్వాతి లక్ష్మి, సిహెచ్ ఓ మోహనరావు, సూపర్ వైజర్ ఈశ్వరమ్మ, ఏ ఎన్ ఎం ఆదినారాయణమ్మ ,ఆశా లు పాల్గొన్నారు.

ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న ఓ అభాగ్యుడు

విశాలాంధ్ర - శింగనమల : మండల పరిధిలోని పెద్దమట్లగొంది గ్రామానికి చెందిన లింగమయ్య సరస్వతి లరెండవ కుమారుడు కార్తీక్‌కు హేమలతతో ఒకటిన్నర సంవత్సరం క్రితం వివాహం జరిగింది. భార్య ఏడు నెలల గర్భవతి, కార్తీక్‌కు రెండు కిడ్నీలు పాడవడంతో కూలీ నాలిపోయి సంపాదించిన సొమ్మంతా ఆసుపత్రులకు కాజేశామని, ఇప్పుడు చేసేది లేక మంచాన వేసకున్నామని, ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తూ మాకుమారున్ని ఆదుకునేందుకు దాతలు ఎవరైనా ముందుకొచ్చి మెరుగైన వైద్యంఅందించి ఆర్థికంగా ఆదుకొనిమాకొడుకునిబతికించాలని తల్లిదండ్రులు బోరున విలపించారు.

వృద్ధాశ్రమానికి మంచం వితరణ

విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో వున్న లీలావతి వృద్ధాశ్రమానికి ఇనుప మంచం వితరణ చేసినట్లు గురు వారం ఆశ్రమ నిర్వాహకురాలు కృష్ణ వేణి తెలిపారు.యాడికి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మహేంద్ర భూపతి రాజు తన తండ్రి జ్ఞాపకార్థం వృద్ధాశ్రమానికి ఇనుప మంచం అందజేశారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణే లక్ష్యం

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : జిల్లా వ్యాప్తంగా ఉన్న వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించడమే లక్ష్య ంగా ముందుకెళ్తామని వక్ఫ్ బోర్డు అనంతపురం జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్ స్పష్టం చేశారు. గురువారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో నూతనంగా ఎంపి కైన వక్ఫ్‌బోర్డు కమిటీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రఫి, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ గౌస్,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ మస్తాన్ సమక్షంలో జరిగింది. చైర్మన్‌గా కాగజ్‌ఘర్ రిజ్వాన్, వైస్ చైర్మన్‌గా అహ్మద్ బాషా, సెక్రటరీగా నూర్‌మహమ్మద్, జాయింట్ సెక్రటరీగా షేక్ ఖాజా, సభ్యులుగా ఖమర్రాజ్, షెక్షావలి, మహమ్మద్ ఆసిఫ్, మహబూబ్ పీరా, మీరాంబాషా, మహమ్మద్ ఫయాజ్‌లు బాధ్యతలు చేపట్టారు.వారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పుడు వైఎస్ జగన్ ముస్లింల పక్షపాతిగా నిలుస్తున్నారని..సామాజికంగా, రాజకీయంగా,ఆర్థికంగా ముస్లిం కుటుంబాలకు తోడుగా ఉంటున్నారని చెప్పారు.

త్వరలో కమిటీ క్షేత్రస్థాయి పర్యటనలు.: అనంతపురం జిల్లాలో సుమారు 5400 ఎకరాలకు పైగా వక్ఫ్‌బోర్డు భూములు ఉన్నాయని వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగ జ్‌ఘర్ రిజ్వాన్ తెలిపారు. గత ప్రభుత్వాల నిర్వాకం వల్ల చాలా చోట్ల భూములు అన్యాక్రాంతం అయినట్లు చెప్పారు. వక్ఫ్‌బోర్డు జిల్లా కమిటీలు గడిచిన 20 ఏళ్లుగా లేవని, గత టీడీపీ ప్రభుత్వం కనీస ఆలోచన కూడా చేయలేదని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతోనే తాజాగా ప్రతి జిల్లాలోనూ వక్ఫ్‌బోర్డులు ఏర్పాటయ్యాయని తెలిపారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో భాగంగా క్షేత్రస్థాయిలో త్వరలో పర్యటనలు చేస్తామని, వాస్తవ పరిస్థితులను కలెక్టర్‌తో పాటు వక్ఫ్‌బోర్డు రాష్ట్ర కార్యాలయానికి నివేదిస్తామని తెలిపారు. ఇప్పటికే అనంతపురం జిల్లాలో సుమారు 76 మందికి నోటీసులు ఇచ్చినట్లు అధికారిక సమాచారం ఉందన్నారు. ఆదాయం కూడా రూ.16 లక్షల వరకు ఉందని, భవిష్యత్‌లో అధికారుల సహకారంతో ఆదాయం పెంచే దిశగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. నిరుపేద ముస్లింలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తామని తెలిపారు.

కలెక్టర్ నాగలక్ష్మిని కలిసిన నూతన కమిటీ : వక్ఫ్‌బోర్డు నూతన కమిటీ సభ్యులు కలెక్టర్ నాగలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం మైనార్టీ సంక్షేమ శాఖ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, వక్ఫ్‌బోర్డు కార్యాలయాలు శిథిలావస్థకు చేరాయని చైర్మన్ రిజ్వాన్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సిబ్బంది కూర్చోవడానికి కూడా సరైన సదుపాయాలు లేవని తెలియజేశారు. అన్ని కార్యాలయాలు ఒకే భవనంలో ఉండేలా చూడాలని కోరారు. దీంతో ఆమె సానుకూలంగా స్పందించారు. త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నూతన కమిటీకి కలెక్టర్ నాగలక్ష్మి శుభాకాంక్షలు తెలియజేశారు.

జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలి

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.1ను హై కోర్టు సస్పెండ్ చేయడంతో ప్రభుత్వానికి చుక్కెదురైంది. ఈ నెల 23వరకు ఈ జీవోను సస్పెండ్ చేయడమే కాకుండా 20లోగా కౌంటర్ దాఖలు చేయాలని వైసీపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించడంతో సీపీఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కార్యదర్శి జాఫర్ నేతృత్వంలో సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, శ్రీరాములు, రాజేష్‌గౌడ్ ఆపార్టీ అనుబంధ సంఘాల నాయకులు జిల్లా కేంద్రంలోని టవర్ క్లాక్ కూడలిలో కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైఖరిని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నాటి చట్టాలను వైసిపి ప్రభుత్వం అమలు చేస్తోందని విమర్శించారు. ప్రజా ఉద్యమాలను అణచివేసే ధోరణిలో సీఎం జగన్ జారీ చేసిన జీవో నంబర్ 1ని సస్పెండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ జీవో నంబర్ 1ని సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టిందని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా జీవో నెంబర్ వన్ ఉందని హైకోర్టు అభిప్రాయ పడినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల రోడ్ షోలు, ర్యాలీలు, సభలు, సమావేశాలు, ప్రజా సంఘాల నిరసన కార్యక్రమాలపై ఆంక్షలు విధిస్తూ వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ వన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలను ప్రజల్లోకి వెళ్లనీయకుండా అడ్డుకునే కుట్రలో భాగంగానే చీకటి జీవో తెచ్చారని మండిపడ్డారు. బ్రిటీష్ కాలం నాటి జీవోలతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. హైకోర్టు తీర్పు సీఎం జగన్‌కు చెంపపెట్టులా ఉందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ మొండి వైఖరిని మార్చుకొని జీవో నెంబర్ ఒకటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతా మని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి,నగర కార్యదర్శి రమణయ్య,నాయకులు రమేష్, ప్రసాద్ జయలక్ష్మి,మున్నా, లికిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఉరవకొండ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు కార్మికులు, ప్రజల,స్వేచ్ఛను హరించే జీవో ఒకటిని తీసుకొచ్చిందని, దీనిని రద్దు చేసేంతవరకు కూడా సిపిఐ మరియు ఏఐటియుసి ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను నిర్వహిస్తామని ఉరవకొండ తాలూకా సిపిఐకార్యదర్శి మల్లికార్జున, ఏఐటీయూసీ జిల్లా నాయకులు చెన్నా రాయుడు తెలిపారు. ఈ జీవోకు వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు అందరు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్, మల్లేష్, వజ్రకరూర్ కార్యదర్శి సుల్తాన్, పోతప్ప తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- శింగనమల : మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యవర్గ స్థాయి సమావేశం గురువారం సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, నియోజకవర్గ కార్యదర్శి టి. నారాయణస్వామిలు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పను మడమ తిప్పను అనే నినాదంతో గత మూడున్నర సంవత్సరాల కిందట అధికారంలోకి వచ్చి పేద, దళిత, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలనే లక్ష్యంగా ఎంచుకొని దాడులు చేస్తూ తన వైఫల్యాలను చాటుకున్నారని మండిపడ్డారు. జగన్ పరిపాలన వైఫల్యాలను ప్రశ్నిస్తే దాడులు చేయిస్తున్నారని, టిడిపి అధినేతచంద్రబాబు పర్యటనలో కొన్ని అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నందుకు పోలీసుల వైఫల్యాలను చాటి చెబుతూ అక్కడ ప్రమాదాలు జరిగాయని, దీన్ని అలుసుగా తీసుకొని బ్రిటిష్ నాటి చట్టాలను నేడు తెరపైకి తెచ్చి రాష్ట్రంలో ప్రతిపక్షాలు ర్యాలీలు, సమావేశాలు పెట్టకూడదంటూ చీకటి జీవో "ఒకటి"ని తెచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ముఖ్యమంత్రి నిరంకుశ వైఖరిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ జీవో నెంబర్ ఒకటిపై హైకోర్టులో అప్పీల్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలపై సిపిఐ రెండు నెలల పాటు దశల వారి పోరాటాలు నిర్వహిస్తున్నట్లు పాల్యం నారాయణస్వామి వెల్లడించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు జగనన్న కాలనీలలో మౌలిక వసతులపై ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పక్కా ఇళ్ల నిర్మాణానికి ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు లబ్దిదారునికి అందించి సిమెంట్, ఇటుకను ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. జనవరి 10, 20 తేదీల మధ్య టిడ్కో ఇళ్ల లబ్దిదారులు జగనన్న కాలనీలలోని లబ్దిదారులతో సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం చేస్తామని హెచ్చరించారు. జనవరి 30న రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామని, ఫిబ్రవరి 6న లబ్దిదారులతో సదస్సులు నిర్వహించి కలెక్టర్లకు మెమో రాండంలు అందిస్తామని, ఫిబ్రవరి 2న విజయవాడలో మహా ధర్నా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రత్యేక హెూదా అంశంపై ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. ప్రత్యేక హెూదా రాష్ట్రానికి వస్తే కేంద్ర ప్రభుత్వ సంస్థలు రాయితీతో కూడిన పథకాలు అమలు అవుతాయని, ఫలితంగా నిరుద్యోగం తీరుతుందని గుర్తు చేశారు. విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జనవరి 2నుండి ఫిబ్రవరి 4వరకు రాష్ట్ర వ్యాప్తంగా జగన్ వైఫల్యాలపై బస్సు యాత్ర ద్వారా నిర్వహిస్తామన్నారు. ఇందులో యువత విరివిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారము 32మంది బలిదానాల ఫలితంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు జరిగిందని, గనులు ఖనిజాలు లేకపోయినా వేల కోట్ల రూపాయలు లాభాలు ఆర్జిస్తున్న స్టీల్ ప్లాంట్‌ను కేవలం 20 వేల కోట్లకు ఆదానీకి అమ్మ చూపుతున్న కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమాలు కొనసాగిస్తామని గుర్తు చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్లూరు మండల కార్యదర్శి డి. పెద్దయ్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. చిన్నప్ప యాదవ్, చేతి వృత్తుదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, గార్లదిన్నె సిపిఐ మండల కార్యదర్శి రాజశేఖర్ శెట్టి, నార్పల మండల కార్యదర్శి సూరి, మహిళా నాయకురాలు నాగముసెమ్మ, రైతు సంఘం నాయకులు బండి రామకృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షులు మధు యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఓబుళపతి, నీసే మధు, పుట్లూరు వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులు రమేష్, రాజు రైతు సంఘం బుక్కరాయసముద్రం మండల అధ్యక్షులు వెంకట్ పాల్గొన్నారు.

వరిగడ్డిని దక్కించుకున్న గోశాల యాజమాన్యం

విశాలాంధ్ర- కణేకల్లు : కనేకల్లు మండల కేంద్రంలో వ్యవసాయ విత్తనోత్పత్తి క్షేత్ర కార్యాలయం నందు గురువారం మధ్యాహ్నం ఎస్ మద్దిలేటి, డిడిఏ, డిఆర్‌సి అనంతపురం ఏడిఏ ఫారం రవి, స్థానిక ప్రజా ప్రతినిధులు రైతుల సమక్షంలో వరిగడ్డి వేలం పాటను నిర్వహించారు. ఈ సందర్భంగా ఖరీఫ్-2022కు సంబంధించిన వరిగడ్డిని విక్రయించుటకు బహిరంగ వేలంలో పాల్గొన్న దల్చినవారు లక్ష రూపాయలు బ్యాంక్ డిమాండ్ డ్రాఫ్ట్ నందు చెల్లించి పేరు నమోదు చేసుకున్నారు. దీంతో ముగ్గురు వేలం పాటు పాడగా ఎస్. తిప్పేస్వామి రూ.2,10,000, ఈరన్న రూ.2,15,000, ఇస్కాన్ గోశాల అనంతపురం వారు రూ.2,16,000 అధికంగా పాడి వేలంపాట దక్కించుకున్నారు. మిగిలిన ఇద్దరికీ వారి ధారావత్తు డిడిలు వారికి వెన్నక్కు ఇవ్వడం జరిగినది. వేలం పాట పాడి గడ్డి దక్కించుకున్న వారు గోశాల యజమాన్యం వారు గడ్డిని పది రోజుల లోపలన మొత్తం గడ్డిని తీసుకొని వెళ్లవలసినదిగా సూచించారు. ధారవత్తు సొమ్ము రూ. 1,00,000 పోను మిగిలిన రూ. 1,16,000 తక్షణమే చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

విశాలాంధ్ర - రాప్తాడు : నేటి యువతరం స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఎస్వీఐటీ కరస్పాండెంట్ వీబీఆర్ శర్మ పిలుపునిచ్చారు. హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలోని ఎన్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో గురువారం స్వామి వివేకానంద జయంతిని సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీబీఆర్ శర్మ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన గొప్ప మానవతావాది అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ చదువు ఉంటే ఉన్నత స్థాయి ఎదుగుతారన్నారు. సర్వమతాల వారితో చికాగో నగరంలో యావత్ ప్రపంచంలోని మత బోధకులు అందరి సమావేశంలో పాల్గొని మైడియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ అని సంబోధించడంతో యావత్ ప్రపంచాన్ని భారతదేశం వైపు మళ్లించారన్నారు. ఆ సభలో మాట్లాడుతూ సర్వ మతాల లోని సారం ఒక్కటే అని బోధించారన్నారు. యువత తమ విలువలను సమర్థిస్తూనే ఆధునిక ప్రపంచంలో ఎలా పాల్గొనా లనే దానిపై అతని ఆలోచనలను కూడా ఇది సూచిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల, చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రరెడ్డి, సీఈఓ ఆనంద కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సూర్యశేఖర రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసులు నాయక్, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు సుబ్రమణ్యం, ఇంద్రసేన, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - గుంతకల్లు : ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు పెండింగ్లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.చిరంజీవి డిమాండ్ చేశారు. పట్టణంలోని పొట్టిశ్రీరాములు కూడలి వద్ద ప్లేట్లల్లో ఆకులు వేసుకొని వినుత్నంగా నిరసన వ్యక్తం చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.చిరంజీవి మాట్లాడుతూ 2018 సంవత్సరం నుండి ధరలు ఆకాశ మంటినా విద్యార్థులకు మేస్ చార్జీలు పెంచలేదు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయలేదు. అనేకమంది పేద, మధ్య, బడుగు, బలహీన, అనుగారిన వర్గాల విద్యార్థులు హాస్టల్‌లో ఉండే విద్యను అభ్యసిస్తున్నారు. తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాక ముందు విద్యార్థులు సమస్యలు పరిష్కరిస్తానీ చెప్పిన ముఖ్యమంత్రి అధికారం లోకి వచ్చి 3 సంవత్సరాలు అవుతున్న విద్యార్థుల సమస్యలు ఎక్కడ పట్టిచుకున్న పాపన్న పోలేదు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లకు ఎక్కడ సొంత భవనాలు ఏర్పాటు చేయలేదు అంటే విద్యార్థులను ఏ విధంగా రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేస్తుందో తెలుసుకోవచ్చు.అద్దె భవనాల్లో హాస్టలు నడు పుతున్న భవనాలు కూడా శిదిలావస్థలో ఉన్నాయి. తరగతి గదుల కొరత, స్నానపు గదులు కొరత ఉన్న ఎక్కడ ప్రజాప్రతి నిధులుఅధికారులుపట్టించుకోవడం లేదు. విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వడం లేదు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు ట్రంకు పెట్టెలు,నోటు పుస్తకాలు,దుప్పట్లు, ఇవ్వాలి. ఖాళీగా ఉన్న వార్డెన్,కుక్, అటెండర్, కామాటి, వాచ్మెన్, ట్యూటర్ పోస్టులను భర్తీ చేయాలి. వారానికి ఒకసారి అధికారులు ప్రజాప్రతినిధులు హాస్టల్లో తనిఖీ చేసి వారి సమ స్యలు పరిష్కరించాలని తెలయజేయడం జరిగింది. తక్షణమే హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులను, విద్యార్థి సంఘాలను, మేధావులను అందరిని కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వంపై ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలియజేశారు. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ఆర్ వెంకట్ నాయక్,ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్‌కుమార్, పట్టణ కార్యదర్శి చంద్ర,సహాయ కార్యదర్శులుసాయి,అఖిల్,రాజు,భవానికుమార్,ఆనంద్,అరవింద్‌పాల్గొన్నారు.

పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయండి

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల పరిధిలోని గడేకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న రెండవ నాడు-నేడు పనులను విడపనకల్ ఎంపీపీ కరణంపుష్పావతి భీంరెడ్డి గురువారం పాఠ శాల నందు పరిశీలించడం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలను, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉండాలి అనే లక్ష్యంతో, పేద విద్యార్థులుకు కూడా మంచి నాణ్యతతో, అన్ని సదుపాయాలుతో కూడిన విద్యను అందించాలి అని, ఉన్నత చదువులు చదువుకోడానికి పేదవిద్యార్థులకు భరోసా కలిగించే విధంగా జగనన్నవిద్యా కానుకలు, అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యా దీవెన అంటూ పలు సంక్షేమ పథకాలు అందించి, పేద కుటుంబాలును అభివృద్ధిలోకి తీసుకురావాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వ బడులు రూపరేఖలను మార్చడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత సమయాల్లో నాడు నేడు పనులు పూర్తిచేయాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి కి, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకూ తెలిపారు. వైసిపి నాయకుడు కరణం భీమిరెడ్డి, ప్రభుత్వ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మనీషా, శివయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ షేక్షావలి, లక్ష్మీదేవి, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో 4ఏళ్ళు జైలుశిక్ష

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం : 11ఏళ్ల బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన (ఫోక్సో) కేసులో ఒకరికి నాలుగేళ్ల జైలు శిక్ష ఈ మేరకు అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు తీర్పు వెలువరింపు దర్యాప్తు అధికారులైన దిశ డీఎస్పీ, దిశ ఎస్సైలను, స్పెషల్ ఏ.పి.పి, కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పీ జిల్లా కేంద్రంలో ఓ 11 ఏళ్ల బాలికపై జరిగిన అత్యాచార యత్నం కేసులో ఒకరికి 4 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు జడ్జి రాజ్యలక్ష్మి తీర్పు వెలువరించారు.ఈ ఘటనపై అనంతపురం దిశ పోలీసు స్టేషన్లో 29-04-22 తేదీన క్రైమ్ నంబర్: 76/2022 యూ/ఎస్ 354,348 ఐపిసి అండ్ ఎస్ఈసి 3, 4 ఆఫ్ పోసెస్ యాక్టు, ఆఫ్ మహిళ పీ ఎస్ లో ఎస్సై సులోచన కేసు నమోదు చేశారు. దిశ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించిన జడ్జి నిందితుడి బాబురావుకి నాలుగు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. పక్కాగా దరాప్తు చేసిన దిశ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఎస్సై సులోచనలను మరియు ప్రాసిక్యూషన్ తరుపున వాదించిన స్పెషల్ ఏపిపి విద్యాపతిలను మరియు కోర్టు కానిస్టేబుల్ మల్లికార్జునలను జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి అభినందించారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-రాప్తాడు : అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేయడమే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రం రాప్తాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మండల కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మూడేళ్లలో ఇంటింటికి జరిగిన లబ్ధిని వివరిస్తూ లబ్ధి పత్రాలను అందజేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల సభ్యులు సిఫార్సు ఉన్నవారికే సంక్షేమ పథకాలు అందేవని, వైసీపీ ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వైఎస్ జగన్ సీఎం అయిన తర్వాత పార్టీలు,కులాలు,మతాలకు అతీతంగా పేదరికం నిర్మూలించేందుకు నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. ఎంపీడీఓ సాల్మన్, తహశీల్దార్ లక్ష్మీనరసింహ, వైస్ ఎంపీపీ మన్నల వరలక్ష్మి, రుద్రంపేట జనార్దన్ రెడ్డి, మరూరు ఆది, నాయకులు చిరుతల నాగేంద్ర, సాకే చంద్ర,ఓబులయ్య, రవికుమార్, మాధవరెడ్డి,నారాయణస్వామి, ఎల్ ఐసీ వెంకటరాముడు, రాము, సాకే నారాయణ, గంజి అభిలాష్, వీఆర్ఓ లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి రమణారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్లు వేణు, ఆలేఖ్య, కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగులో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం : అద్భుతమైన సీరియల్స్, సూపర్ హిట్ కార్యక్రమాలు, సినిమాలతో ఆకట్టుకునే జీ తెలుగులో ఈ సంక్రాంతి పండుగకు మరింత వినోదాన్ని అందిస్తూ జనవరి 14వ తేదీ ఉదయం 9 గంటలకు సంక్రాంతి సంబరాలు మొదటిభాగం ప్రసారం కానుందన్నారు. టీవీ స్టార్స్‌లతో పాటు ఎనర్జిటిక్ యాంకర్లు రవి, శ్యామల తమ అద్భుతమైన యాంకరింగ్తో అలరించారని, అంతేకాకుండా కొన్ని ఆహ్లాదకరమైన గేమ్‌లు ఉన్నాయన్నారు. ఆద్యంతం ఆకట్టుకునే కార్యక్రమాలు, జీ కుటుంబ సభ్యుల ఆటాపాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాయన్నారు. సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక అతిథిగా హాజరైన క్యూట్ బబ్లీ మృణాల్ ఠాకూర్ అందరి హృదయాలను గెలుచుకున్నారన్నారు. రెండో భాగం జనవరి 15న సాయంత్రం 6 గంటలకు ప్రసారం అవుతుందని, సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ సంక్రాంతి సంబరాలు ఈ రెండో భాగంలో ఉంటాయన్నారు. ప్రేక్షకుల్లానే, ఆమె కూడా టీవీ స్టార్స్ యొక్క పర్ఫార్మెన్స్‌లు వీక్షించారని,సంక్రాంతి సంబరాల్లో భాగంగా టీవీ స్టార్స్‌ను రెండు టీమ్లుగా విభజించారని,ఈ రెండు టీమ్లకు హరిత,అన్నపూర్ణమ్మ లీడర్లుగా వ్యవహరించారన్నారు.ఈ రెండు టీమ్ల మధ్యే డ్యాన్స్ పర్ ఫార్మెన్స్, ఆటలు, కుండ పగులగొట్టడం, సంక్రాంతి ప్రత్యేక భోజనం వంటి కార్యక్రమాలతో జీ తెలుగు సంక్రాంతి సంబరాలు ప్రేక్షకులకు సరికొత్త ఆనందాన్ని అందిస్తాయనడంలో సందేహం లేదని తెలిపారు.

నీటిలో పడి బాలిక మృతి

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ మండలం పెన్నహెూబిలంలో ప్రమాదవశాత్తు మహిత(14) 9వ తరగతి చదువుతున్న బాలిక నీటిలో పడి మృతి చెందింది. బుక్కరాయసముద్రం మండలం నీలంపల్లి గ్రామానికి చెందిన హిమ బిందు ఇద్దరు కూతుర్లతో కలిసి సంక్రాంతి పండుగ సెలవులు కావడంతో గురువారం నరసింహస్వామి దర్శనానికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. తల్లితో పాటు ఇద్దరు కూతుర్లు కూడా స్వామి దర్శనం చేసుకుని సమీపంలో ఉన్న జలపాతం వద్ద నీటిలో సరదాగా ఆడుతుండగా ప్రమాదవశాత్తు నీటిలో పడి బాలిక మృతి చెందినట్లు మృతురాలి తల్లి తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 13, జనవరి 2023

జీవో నెంబరు 1ని వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బైన డిమాండ్ చేశారు. గురువారం ఏ టి సి ఆధ్వర్యంలో గణేష్ కూడలిలో జీవో కాపీలను కాల్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బయన్న మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం బిటీష్ కాలంనాటి జీవోను తీసుకొచ్చి ప్రతిపక్షాల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షపార్టీలు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన రావడంతో చూసి ఓర్వలేకనే రాష్ట్రప్రభుత్వం చీకటి జీవో జారీ చేసిందన్నారు. ఇలాంటి ప్రయోగాలు జగన్ ప్రభుత్వం, పార్టీ ప్రజాదరణ కొల్పోతోందన్నారు. ప్రభుత్వానికి, సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు జయలక్ష్మి, ఏఐటీయూసీ నాయకులు బాషా, వెంకటప్ప, ప్రసాద్, దొడ్డప్ప, నరసింహులు పాల్గొన్నారు.

ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రానికి పట్టిన ఖర్మ ఇదేనా...!

విశాలాంధ్ర - చిలమత్తూరు : సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు పంచాయితీ చిన్నన్నపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వ పని తీరును అడిగి తెలుసుకుంటూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విన్నారు. దీంతో జగన్ పాలనా తీరు పై విచారం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే సంక్షేమం, అభివృ ద్ధి జరుగుతుందని భరోసా ఇచ్చారు.వైసీపీ ప్రభుత్వం మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రం అంధకారమైందన్నారు.నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేని అసమర్థ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో మోసాలు, అబద్ధాలు, దౌర్జన్యాలతో సాగుతుందని ఆరోపించారు. అడ్డు, అదుపు లేకుండా పెరుగుతున్న నిత్యావసర ధరలు, ధాన్యాన్ని కొనేనాథుడు లేక రైతులు విలవిలలాడుతున్నను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నతీరు, పెంచిన విద్యుత్ ధరలు చూసి అక్వా రైతుల, ఉపాధి లేక నిరుద్యోగులు ఇదేం ఖర్మ అంటూ ఆరోపిస్తున్నారన్నారు. ఎక్కడ సమస్యలు అక్కడే తిష్ట వేస్తున్నా ప్రభుత్వం మొద్దనిద్రలో ఉందని మండి పడ్డారు. ప్రజలంతా ఏకమై ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, వచ్చే ఎన్నికల్లో ఈ రాష్ట్ర సీఎంగా చంద్రబాబును ఎన్నుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాబు రావాలంటే జగన్ పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నందీష్, జయచంద్ర రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, అప్పనపల్లి రైతు సంఘం అధికార ప్రతినిధి శ్రీనివాసరెడ్డి, యూనిట్ ఇంచార్జ్ గంగాధర, ముద్దన్న , బూత్ కన్వీనర్ శ్రీరామప్ప, లాలేపల్లి రైతు సంఘం మండల అధ్యక్షులు గంగప్ప, వైస్ కన్వీనర్ రామప్ప, రైతు సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు , మైనార్టీ అధ్యక్షుడు కల్లిముల్ల, ముస్తఫా, సోమశేఖర్ రెడ్డి, రాజశేఖర్, బ్రహ్మానంద రెడ్డి, ఎన్.బి.కె ఫాన్స్ రామాంజి, నారాయణస్వామి, వెంకట్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌక ధాన్యపు డిపోలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ గురువారం కార్తీక్ ఐ.ఎ.యస్ మంగాపురం, వెంకటరెడ్డిపల్లి గ్రామాలలో గల చౌక ధాన్యపు డిపోలను నెంబర్. 1252009 మరియు 1252011ఆకస్మికంగా తనిఖీ చేశారు. వినియోగదారులకు ప్రభుత్వము సరఫరా చేసినటువంటి సరుకులను సరైన తూకా లలో ఇస్తున్నారా లేదా నిల్వల గురించి స్టాక్ బుక్కు గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ పౌర సరఫరాల ఉప తహశీల్దార్ ప్రభావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - హిందూపురం: శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం టూ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ, నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రికని, ఎప్పటికప్పుడు అవినీతిని బట్టు బయలు చేస్తూ, ప్రజల మన్ననలు పొందిన పత్రిక విశాలాంధ్ర అని వారు కొనియాడారువారు. ఈ కార్యక్రమంలో హిందూపురం విశాలాంధ్ర విలేకరులు ఆర్. రంగనాథ్,జి.గోపాల్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలకు బహుమతుల ప్రధానం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణము నందు సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు విద్యార్థినీ విద్యార్థులకు మమకారాల పెన్నిధి మాతృమూర్తి- నా కృతజ్ఞతలు, అను అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీ నందు పాల్గొన్న పెనుకొండ సిద్ధార్థ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ తో పాటుగా పెన్నులు స్వామివారి చిన్న ఫోటోలను శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ శంకర, పాఠశాల ప్రిన్సిపాల్ లింగారెడ్డి కి అందజేసి, వారిచేత మరియు పాఠశాల అధ్యాపకుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయబడినది.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మండల పరిధిలోని జంగాలపల్లి- ప్రసన్నాయ పల్లి వద్ద గురువారం ఉదయం గుర్తుతెలియని 45 సంవత్సరాల లోపు వయసు గల వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసు కున్నట్లు రైల్వే జీఆర్ పి. సి ఐ. నాగరాజు గురువారం విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే కీమెన్ తెలిపిన మేరకు సంఘటన స్థలానికి మా సిబ్బంది వెళ్లడం జరిగిందని, ఎటువంటి ఆధారాలు లభించ లేదన్నారు. కావున మృతి చెందిన వ్యక్తి యొక్క ఆచూకీ వివరాలు ఎవరికైనా తెలిసిన యెడల సెల్ నెంబర్.. సీఐ..9908837888 కు గాని ఎస్సై సెల్ నెంబర్.8500238200 కు సమాచార అందించాలని వారు సూచించారు.

టీటీడీకు గోనుగుంట్ల నితిన్ సాయి విరాళం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న పలు సంస్థలకు నితిన్ సాయి గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తనయుడు గోనుగుంట్ల నితిన్ సాయి గురువారం తిరుమల లో 60 లక్షలు విలువచేసే చెక్కులను విరాళంగా అందజేశారు. తిరుమల లో ఉదయం నితిన్ సాయి శ్రీవారిని దర్శించుకుని టీటీడీ డొనేషనల్ సెల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సెల్వం కు ఆ డిడి లను అందజేశారు. ఈ సందర్భంగా నితిన్ సాయి మాట్లాడుతూ ఈ విరాళంలో అన్న ప్రసాదం కొరకు 10 లక్షలు, గో సంరక్షణ ట్రస్ట్ కొరకు పది లక్షలు, అనాథ పిల్లల సంరక్షణకు పదిలక్షలు, బర్డ్స్ హాస్పిటల్కు 10 లక్షలు, హిందూ దేవాలయాల పునరుద్ధరణకు పది లక్షలు, తిరుమల కాటేజీల నిర్మాణానికి 10 లక్షలు గా అందజేయడం జరిగిందన్నారు. గోనుగుంట్ల నితిన్ సాయి తన దాతృత్వాన్ని చాటుకోవడం పట్ల టిటిడి అధికారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చేయించి, పూజలను నిర్వహించారు.

గ్రామ పంచాయతీకి 2.30 లక్షలు ఆదాయం

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోనీ పి. బ్యాడిగేరా చెరువు, వాడగుంటానాహల్లి చెరువు, కేంకర చెరువు లలో చేపలు పెంపకానికి విక్రయించడానికి నిర్వహించిన వేలంపాటలో పి. బ్యాడిగేరా పంచాయతీ కి రూ. 2.30 లక్షలు ఆదాయం సమాకూరినట్లు మండల విస్తరణ అధికారి పద్మ, పంచాయతీ కార్యదర్శి పణిరాజు తెలిపారు. పి బ్యాడిగేరా గ్రామసచివాలయం లో గురువారం మూడు చెరువులో చేపల పెంపకానికి వేలం పాట నిర్వహించగా ఈ వేలం పాటలో పి బ్యాడిగేరా చెరువు నుఅదే గ్రామానికి చెందిన లోకేష్ 1,01000 పాట పాడి దక్కించుకొన్నారు. అలాగే వాడగుంటానాహల్లి గ్రామ చెరువును లింగరాజు 71,000 రూపాయలకు పాట పాడగ, కేంకేరా గ్రామ చెరువు ను కృష్ణ మూర్తి 58,000 రూపాయలకు వేలం పాట ద్వారా దక్కించుకొన్నారు. ఈమూడు చెరువుల వేలం పాట ద్వారా పి బ్యాడిగేరా గ్రామ పంచాయతీ కి రూ. 2,30,000 రూపాయలు ఆదాయం వచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సర్పంచ్ నరసమ్మ,ఎంపీటీసీ సభ్యులు సురేష్, గ్రామసచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్స్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు సక్రమంగా అందించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: నిత్యవసర సరుకులను ప్రజలకు చౌక ధాన్యపు డీలర్లు సక్రమంగా అందించాలని శ్రీ సత్య సాయి జిల్లా సివిల్ సప్లై డిఎం అశ్విత నారాయణ నాయక్ తెలిపారు. గురువారం కొత్తచెరువులోనే బుక్కపట్నం రోడ్డు నందు ఉన్న షాప్ నెంబర్ 3 ని ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రజలకు స్కేల్ పైన తూకాలు సక్రమంగా ఇస్తున్నారా లేదా అని పరిశీలించారు. డీలర్లు సక్రమంగా నిత్యవసర సరుకులు ఇస్తున్నారా లేదా అని లబ్ధిదారులను ఆయన అడగ్గా వారు సక్రమంగా ఇస్తున్నారని తెలిపారు. కందిబేళని నాణ్యతను పరిశీలించి వాటిని నీటిలో ఉడికించి నాణ్యతను తెలుసుకున్నారు. జిల్లావ్యాప్తంగా ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అక్రమాలకు చోటు లేకుండా లబ్ధిదారులకు సకాలంలో వీటిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దార్ భాస్కర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు నవీన్ నాయక్, చౌక దానిప, డీలర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండల పరిధిలోని కె.పూలకుంట గ్రామ సచివాలయం పరిధిలోని కె. పూలకుంట, దామవాండ్ల పల్లి, నందు కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి.సిద్ధారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కి ప్రజలు గజమాలతో సత్కరించి, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పై అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, జడ్పిటిసి విశ్వనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచ్ పంచరత్నమ్మ, ఎంపీటీసీ లు సుమియా, లక్ష్మీదేవి, భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, సర్పంచులు కృష్ణారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, యూసఫ్, హైటెక్ రమణ, రమణారెడ్డి, సెమివుల్లా, ఉత్తన్న, శంకర, కో ఆప్షన్ బట్టి హైదర్ వలి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు దశరథరామయ్య నాయుడు, శంకర, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణం, సింగల్ విండో అధ్యక్షులు జయ చంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు ఆదిమూర్తి, చంద్రారెడ్డి, అగ్రి బోర్డు చైర్మన్ ముస్తఫా, మాజీ సర్పంచ్లుఅక్బర్, విశ్వనాథరెడ్డి, సుధాకర్, నాగేంద్ర, రిటైర్డ్ డిసిటిఓ భాస్కర్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ ఆనంద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్ర, బీసీ సెల్ లక్ష్మీపతి యాదవ్,యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి. డీలర్ జయ చంద్రారెడ్డి, శ్రీధర్ రెడ్డి, మౌలాలి, వెంకటరెడ్డి, రమణారెడ్డి, మంజునాథ్, రమణ, శీనా, ఈశ్వర్ రెడ్డి సోమిరెడ్డి, సూరి, సూర్యనారాయణ, శంకర, యుగంధర్ రెడ్డి, రాజారెడ్డి మండల అధికారులు, సోషల్ మీడియా సోదరులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రైళ్లలో దొంగతనం చేసే వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఇటీవల జిల్లా వ్యాప్తంగా రైళ్లల్లో దొంగతనాలు అధికంగా కావడంతో, జి ఆర్ పి పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి, ప్రయాణికుల భద్రతకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఓ రైలు దొంగను గురువారం అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు రైల్వే జి ఆర్ పి సి ఐ నాగరాజు ఎస్సై బాలాజీ నాయక్ అనంతపురం ఎస్సై విజయ్ కుమార్లు తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ధర్మవరం, హిందూపురం జి ఆర్ పి పోలీసులు రైల్వే ప్లాట్ఫారం వద్ద విధులు నిర్వహిస్తూ ఉండగా గురువారం ఉదయం కర్ణాటక రాష్ట్రానికి చెందిన యాదగిరి తాలూకా గ్రామానికి చెందిన ఉమేష్ స్వామి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఉమేష్ బెంగళూరు సిటీ లో ఉంటూ చిన్న, చిన్న దొంగతనాలకు అలవాటు పడ్డాడని, 2021 సంవత్సరము నుంచి రైళ్లల్లో దొంగతనాలు చేయుట అలవాటు పడిన అతన్ని పట్టుకొని విచారించగా, పలు దొంగతనాలు చేసినట్లు వెల్లడైందని తెలిపారు. ఉమేష్ నుంచి 129 గ్రాములు బంగారు, ఒక సెల్ ఫోను, మహిళ వాడే స్విస్టోన్, మొత్తం విలువ రూ.3,66,000 దొంగతనం చేశారని తెలిపారు. ఆ సొమ్మును అంతా రికవరీ చేసి ముద్దాయిని రిమాండ్ కొరకు గుంతకల్ రైల్వే కోర్టుకు తరలించడం జరిగిందన్నారు. ధర్మవరం జీఆర్పి సీఐ నాగరాజు మాట్లాడుతూ రైళ్లలో ఎటువంటి నేరాలు జరగకుండా గస్తీని మరింత పెంచుతామని రైల్వే ఉన్నతాధికారుల సహకారంతో సీసీ కెమెరాల పెంపునకు కూడా కృషి చేస్తామని తెలుపుతూ, రైల్వే ప్రయాణికుల భద్రతే మా యొక్క లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఆర్పి పోలీసులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్‌కు సన్మానం

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక మండల బిజెపి నాయకులు ఆధ్వర్యంలో సత్య సాయి జిల్లా భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్గా జియంశేఖర్ నుప్రభుత్వం నియమించడం విదితమె. పెనుగొండ సర్వశెట్టి కల్యాణ మండపంలో జయం శేఖర్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. కన్వీనర్ నీరు గంటివేణుగోపాల్, ప్రధానకార్యదర్శి పి.రవిశంకర్,పవన్,నాయకుల మహదేవ్, తిప్పయ్య స్వామి, మోహన్, ప్రకాష్, నరసింహులు,వేణు,సురేష్, గోపాల్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-రొళ్ల: అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేయడమే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్.ఎం.తిప్పేస్వామి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మల్లసముద్రం, అగ్రహారం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ మూడేళ్లలో జరిగిన లబ్ధిని వివరిస్తూ లబ్ధి పత్రాలను అందజేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల సభ్యులు సిఫార్సు ఉన్నవారికే సంక్షేమ పథకాలు అందేవని, వైసీపీ ప్రభుత్వంలో అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈఓఆర్ డి కృష్ణప్ప, ఎస్సై వెంకటరమణ, ఏపీవో నాగరాజు, అంగన్వాడి సూపర్వైజర్ సన్నమ్మ, వీఆర్వో సూర్యప్రకాష్ రావు, సోషల్ మీడియా కన్వీనర్ మహంతేష్, సచివాలయ కన్వీనర్ ఆంజనేయులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అలువనపల్లి శ్రీనివాస్, వైస్ సర్పంచ్ రవికుమార్,నాయకులు రంగనపల్లి నాగేంద్ర,యంజారప్ప,సంతోష్ పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకలు పంపిణీ

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని దిగువపల్లి తండా పంచాయితీలో గురువారం తెలుగు దేశం పార్టీ నాయకులు చంద్రనాయక్, శ్రీరామ్ నాయక్ ఆధ్వర్యంలో సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొడికొండ మాజీ సర్పంచ్ (బీసీ సెల్ అధ్యక్షుడు) బాలాజీ హాజరైదిగివపల్లి తాండ ప్రజలకు నూతన సంవత్సరం శుభకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగ ఉన్నప్పుడు తెలుగు ప్రజలకు సంక్రాతి పండగ సందర్భంగా ఉచితంగా సంక్రాతి కానుకలు అందించి అనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలనాటి జ్ఞాపకాలను ప్రజలు గుర్తించుకొనేలా దిగువపల్లి తండా పంచాయతీ పరిధిలో సంక్రాంతి కానుకగా గ్రామ ప్రజలకు ఉచితంగా సంక్రాతి కానుక కిట్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామస్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

ఘనంగా వివేకానంద జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుయువత మండల కమిటీ అధ్వర్యంలో గురువారం స్వామి వివేకనంద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మాజీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ అంకె అమరేంద్ర మాట్లాడుతూ భారత దేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన ఘనత స్వామి వివేకానంద దని తెలియజేశారు. తెలుగు యువత అధ్యక్షుడు బెస్త నాగార్జున మాట్లాడుతూ జనవరి నెల వచ్చింది, ప్రభుత్వం యువతకు అందించాల్సిన జాబ్ క్యాలెండర్ ఎక్కడ అని ఎద్దేవా చేశారు.. విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు కియా కార్ల పరిశ్రమ స్థాపించి దాదాపు 8000 మంది యువత మన మండలం నుంచి ఉపాధి పొందుతున్నారని, ఆ విధంగా ఉపాధిని కల్పించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి ముత్యాలప్ప, జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు పార్థసారథి, ఐటీడీపీ పవన్, గాండ్ల సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ గార్లదిన్నే భాస్కర్, చెన్నకేశవ గౌడ్, అక్కులప్ప, శివ, నరేంద్ర రెడ్డి, హరి, రవి, సుబ్బు, నరసింహులు, పల్లెన్న, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని పలు కళాశాలలో పాఠశాలలో గురువారం జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రిజ్వాన్ భాష ఆధ్వర్యంలో160వ వేడుకలు నిర్వహించారు. అనంతరం రిజ్వాన్ భాషా మాట్లాడుతూ నేటి యువతకు సంకల్ప బలం ఉండాలని, ఆశను కోల్పోతే కనీసం ఓపికగా ఆలోచించే మనస్తత్వం ఉండాలని తెలిపారు. సంక్రాంతిని పురస్కరించుకొని తాడు లాగులాట, సంక్రాంతి ముగ్గులు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఏవో కరీముల్లా, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీ సత్య కృపా మహిళా డిగ్రీ కళాశాలలో కూడా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు జరిగాయి. వివిధ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. తదుపరి పట్టణంలోని సాంస్కృతిక మండలి లో వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాంస్కృతిక మండలి అధ్యక్షులు సత్రశాల ప్రసన్నకుమార్, యోగ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యక్షులు తిరుమలేష్, ఉప కార్యదర్శి ఈశ్వరయ్య, కోశాధికారి కట్టా రవి కుమార్, కమిటీ సభ్యులు దాసరి రామన్న, సుబ్బయ్య నాయుడు, కాటంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొత్తచెరువు: శాఖ గ్రంథాలయంలో నాలుగు రోడ్ల కూడలిలో నెహ్రూ విగ్రహం వద్ద ఘనంగా వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి గ్రంథాలయ అధికారి కె జయరాం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ అవనిద్యాన్ని సంస్కృతి సాంప్రదాయాలని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అన్నారు. హిందూ తత్వం గురించి విశేషాన్ని విశిష్టతని గొప్పతనాన్ని ప్రజలకు వివరించారు. యువకుల వ్యక్తిత్వం గురించి విద్య గురించి చాటి చెప్పిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ సాంబయ్య, వెంకటరమణ అప్ప, వెంకటప్ప, సుబ్రహ్మణ్యం, రాఘవ, అటెండర్ మునీరు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తనకల్లు: యువత భవితకు స్ఫూర్తినివ్వడంతోపాట ప్రపంచానికే తెలుగు సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేసిన తత్వశాలి వివేకానందుడు అని తెలుగు యువత నాయకులు పేర్కొన్నారు. జనవరి 12 వివేకానందుని జన్మదిన సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత అంతా వివేకానందుని సూక్తులను ఆయన తెలియజెప్పిన మార్గాలను ఎంచుకొని నడవడిక ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం తెలుగు యువత అధ్యక్షుడు బాబ్జాన్, అసెంబ్లీ అధ్యక్షుడు కొమ్మినేని గంగయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు రాజశేఖర్ బాబు, తనకల్లు మండల తెలుగుదేశం అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, హరి, భార్గవ్, పులి, మహేష్ పాల్గొన్నారు.

జ్యోతుల ఉత్సవాలకు విరాళం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఎల్పికేపురం జ్యోతుల ఉత్సవానికి గురువారం వైఎస్ఆర్సిపి 27వ ఇంచార్జ్ నాయకుడు, ఆర్టీసీ డివిజన్ గౌరవ అధ్యక్షులు డోలా రాజారెడ్డి తన వంతుగా దైవకార్యానికి 5000 రూపాయల విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎల్పికేపురం కమిటీ వారు డోలా రాజారెడ్డికి కృతజ్ఞతలను తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా డోలా రాజారెడ్డి అనేక సేవా కార్యక్రమాలను చేయడంతో పాటు, ఎంతోమంది పేద ప్రజలకు, అనాథలకు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడొద్దు

విశాలాంధ్ర-బుక్కపట్నం: అసాంఘిక కార్యకలాపాలైన కోడి పందాలు జూద కేంద్రాలు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నరసింహుడు తెలిపారు.గురువారం మండల పరిధిలోని చంద్రాయునిపల్లి, సిద్ధరాంపుర, గునిపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

వైస్సార్సీపీ టౌన్ కన్వీనర్‌గా ముద్దల భాస్కర్

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు వైస్సార్సీపీ టౌన్ కన్వీనర్ గా ముద్దల భాస్కర్ ను ఎన్నిక చేసినట్టు ఉత్తర్వులు వెలుబడినాయని ఆయన తెలిపారు. వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్నానని, తనను గుర్తించి పదవి ఇవ్వడం పట్ల పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి మండల వైస్సార్సీపీ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఓమ్ము చేయక పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

రైతులతో ముఖాముఖి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మండల పరిధిలోని దర్శనమల గ్రామంలో గల రైతు భరోసా కేంద్రంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. అనంతరం వారు రైతులతో మాట్లాడుతూ ఈ -క్రై తమ పరిధిలోని ఆర్ బి కే లో చేయించుకోవాలని, సున్నా వడ్డీ, పంట రుణాల కొరకు, ప్రతి రైతుకు సంవత్సర కాలంలో రుణాలతో పాటు రెన్యువల్ కూడా చేసుకోవాలని తెలిపారు. రవి 2022 కాలానికి పంటవేసిన ప్రతి రైతు ఈక్రాప్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రైతులకు కావలసిన ఎరువులను రైతు భరోసా కేంద్రం ద్వారానే సరఫరా చేయాలని తెలిపారు. రైతులు వేరు శనగ సాగు చేసిన పంటకు జిప్సం ఎరువును కచ్చితంగా వాడాలన్నారు.పంటలకు అవసరమైనప్పుడు పురుగుల మందులు కూడా పిచికారి చేయాలని తెలిపారు. సహాయ సంచాలకులు ధర్మవరం కృష్ణయ్య, జిల్లా వనరుల క్షేత్రం పుట్టపర్తి ఏ డి ఏ సనావల్ల, విద్యావతి మండల వ్యవసాయ అధికారి, రైతు భరోసా కేంద్ర గ్రామ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

వేమన జయంతికి క్యాలెండర్ విడుదల

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలో 19- 01- 2023 శ్రీ మహాయోగి వేమన జయంతిని ప్రభుత్వ లాంఛనాలతో జరపడానికి జీవో నెంబర్ 164ని 30- 12- 2022 విడుదల చేయడం జరిగింది. పెనుకొండ సబ్ కలెక్టర్ వేమన సంక్షేమ సంఘాన్ని ఆహ్వానించి 19-01-2023 శ్రీ మహాయోగి వేమన జయంతిని సబ్ కలెక్టర్ కార్యాలయం లో గల భువన విజయంలో నిర్వహించ బడునని, దీనికి సంబంధించిన విధివిధానాలు చర్చించడం జరిగినది.ప్రభుత్వ అధికారులు,విద్యార్థులు అందరు పాల్గొనే విధంగా చర్చించడం జరిగింది. ఆతరువాత వేమన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2023 రెడ్డి జేఏసీ క్యాలెండర్ విడుదల చేయడం జరిగింది. వేమన సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుండి సంక్రాంతి పోటీలు

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండల పరిధిలోని ఎం.అగ్రహారం లో శుక్రవారం నుండి 2 రోజులు పాటు సంక్రాంతి సంబరాల్లో భాగంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నమని యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి తెలిపారు.సంక్రాంతి పండుగ నుండి సూర్యడు తన దిశ మార్చుకొని దక్షిణ యానము నుండి ఉత్తరాయణమునకు ప్రారంభమైన శుభ దినమును సంక్రాంతి అంటారని.మానసిక ఉల్లాసం కోసం జరుగు క్రీడా పోటీల్లో.స్నేహ పూరిత వాతావరణంలో జరుగుతాయని తెలిపారు.

పింఛనుదారులతో అధ్యయనం

విశాలాంధ్ర-బత్తలపల్లి: సామాజిక భద్రత పింఛన్ విభాగంలో జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ బృందం పింఛన్ దారులతో నేరుగా సంప్రదించి అధ్యయనం చేయడం జరిగింది. గురువారం మండలంలోని నాలుగు గ్రామ సచివాలయాల పరిధిలోని 83 మంది వివిధ రకాల పింఛను లబ్దిదారులతో వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం నందు ఎన్ఐఆర్డీ సంస్థ ప్రతినిధుల కిరణ్, భవాని, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.యన్. నరసయ్య, ఏం.పి.డి.ఓ సాయి మనోహర్, డి.పి.యం సి.వెంకట ప్రసాద్, డి.పి.యం(చేయూత) రమణప్ప, ఏ.పి.యం సుదర్శన్ రాజు, వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు ప్రతి నెల సక్రమంగా మీకు నేరుగా పంపించను అందుతున్నాయా, పోటు పాట్లు ఏమైనా ఉన్నాయా అంటూ లబ్ధిదారుల నుంచి వివరాలను సేకరించారు. వారి వెంట చైత్రసాయ అధికారులు పాల్గొన్నారు.

మృతురాలికి నివాళి

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని పెద్దగువ్వలపల్లి గ్రామంలో టీడీపీ కుటుంబ సభ్యులు ఉప్పర సుబ్బరాయుడు భార్య అశ్వర్తమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చనిపోగా ఇంటికి వెళ్లి భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెదేపా రాష్టకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ. ఆమెతోపాటుగా మాధవ నాయుడు,మాజీ ఎంపీపీ నరసింహులు, వీరాంజీనేయులు, తిరుపాల్ నాయుడు,క్రిష్టప్ప, చేన్నకేశవులు, అక్బర్,తిమ్మయ్య, అంజి, మరియు స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.